# ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### మాజీ మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట అర్బన్ : బక్రిచెప్యాలలో ఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న హరీశ్‌రావును సన్మానిస్తున్న గ్రామస్తులు

సిద్దిపేట అర్బన్, మే 7 : ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బక్రిచెప్యాలలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**చిన్నకోడూర్‌లో..**

చిన్న కోడూర్, మే 7 : మన దేశ సైనికులకు రేణుకాఎల్లమ్మమాత దయ ఉండాలి. పాకిస్తాన్‌తో వీరోచితంగా పోరాడిన దేశ సైనికులకు విజయం చేకూరాలని ఎల్లమ్మ తల్లిని మొక్కుకున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. చిన్నకోడూరు మండలం మాచాపూర్‌లో ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నిర్వహించిన కల్యాణోత్సవంలో మాజీమంత్రి హరీశ్ రావు ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఒకప్పుడు మన మాచాపూర్ గ్రామం చెరువు నిండాలంటే కప్పతల్లి ఆట ఆడేవాళ్లు అన్నారు. కానీ ఇప్పుడు కాళేశ్వరం కట్టి రంగనాయక సాగర్ కట్టిన తర్వాత ఏడాదికి రెండు పంటలు పండించుకొని రైతులు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ సుంచు ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ, మండల నాయకులు పాల్గొన్నారు.

**కన్యకా పరమేశ్వరీ అమ్మవారి పూజలో**

సిద్దిపేట, మే 7 : సిద్దిపేట పట్టణంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవీమాత ఫొటోను ఆవిష్కరించి, 2000 మంది వైశ్య కుటుంబీలకు అమ్మవారి ఫొటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వైశ్య సంఘం అధ్యక్షుడు బాల రాజేశం, కార్యదర్శి పోశెట్టి శ్రీకాంత్, బచ్చు రమేశ్, పుల్లూరు శివ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వానికి జ్ఞానోదయం కలగాలి**

సిద్దిపేట, మే 7 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆగమాగం చేస్తుంది. అమ్మవారి దయతో ఈ ప్రభుత్వానికి జ్ఞానోదయం కావాలని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం రాంపూర్‌లో శ్రీ రేణుకాఎల్లమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రాంపూర్‌లో నిర్మించే హనుమాన్ దేవాలయానికి రూ.10లక్షలు గత ప్రభుత్వంలో మంజూరు చేశానన్నారు. వ్యక్తి గతంగా రూ. లక్ష ఇచ్చానన్నారు. త్వరగా ఆలయ అభివృద్ధి జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రాంపూర్ ఎల్లమ్మ ఆలయంలో కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

## నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్



సమీక్షలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, మే 7 : ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి ఆన్‌లైన్ ఎంట్రీ చేసి గ్రౌండింగ్ కోసం సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో మండలాభివృద్ధి అధికారులతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడారు. పనులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన అన్ని గ్రామపంచాయితీల్లో డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేయాలన్నారు. డీఆర్‌వో నాగ రాజమ్మ, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, డీపీవో దేవకిదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

**సుందరీకరణ పనుల పరిశీలన**

హుస్నాబాద్‌టౌన్, మే 7: పట్టణంలో జరుగుతున్న ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను బుధవారం సాయంత్రం అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు. ఎల్లమ్మ చెరువు కట్టపై జరుగుతున్న ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, పీఆర్‌డీఈ మహేశ్, ఏఈ మహేశ్‌తో పాటు పలువురు ఉన్నారు.

## కార్మిక సంక్షేమానికి కృషి

### సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

గజ్వేల్, మే 7: కార్మిక సంక్షేమం సీఐటీయూతోనే సాధ్యమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు అన్నారు. బుధవారం రాణే కంపెనీలో జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో బీఎంఎస్‌పై 34ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తం 155 ఓట్లకు గాను సీఐటీయూకు 94 ఓట్లు కాగా, బీఎంఎస్‌కు 60 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, యూనియన్ అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ ఇది కార్మికుల విజయమని, సీఐటీయూను నమ్ముకొని కార్మికులు నాలుగోసారి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కంపెనీ నుంచి గజ్వేల్ వరకు బైక్ ర్యాలీ తీసి అంబేద్కర్ చౌరస్తాలో సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, గోపాలస్వామి, వేణుగోపాల్, స్వామి, బిక్షపతి, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింహులు, సాజిద్, వెంకట్రావ్, శ్రీనివాస్, రంగారెడ్డి, కృష్ణ, రాజగోపాల్, ఏ.స్వామి పాల్గొన్నారు.

## పంటల మార్పిడితో అధిక ఆదాయం



రైతుల నుద్దేశించి మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్వేత

గజ్వేల్, మే 7 : పంటల మార్పిడితో అధిక ఆదాయం సాధించే అవకాశాలున్నాయని అందుకు రైతులు సాగు చేసే పంటల్లో మార్పులు చేయాలని శాస్త్రవేత్త డాక్టర్ శ్వేత అన్నారు. బుధవారం మండల పరిధిలోని అక్కారంలోని రైతువేదికలో వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. రైతులు యూరియా వాడకాన్ని తగ్గించాలని, అవసరం మేరకు వినియోగించాలన్నారు. నేల స్వభావాన్ని కాపాడాలని, పచ్చిరొట్ట వాడకం పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, ఏడీఏ బాబునాయక్, ఏవో నాగరాజు, వైస్ చైర్మన్ సర్దార్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



గౌరవెల్లిలోని ధాన్యాన్ని పరిశీలిస్తున్న మల్లికార్జున్‌రెడ్డి తదితరులు

అక్కన్నపేట, మే 7: ధాన్యం కొనుగోళ్లలో వేగవంతంగా చేపట్టాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గౌరవెల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం, తరుగు పేరిట ఎక్కువ కాంటాలు పెడుతూ రైతులను ఇబ్బందులను గురి చేస్తున్నారు. దీనిపై రైతుల పక్షాన అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. గాలి వాన బీభత్సంతో నష్టపోయిన మామిడి రైతులను ఆదుకొని నష్ట పరిహారం అందించాలన్నారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి సూరంపల్లి పరశురాములు, గోపగాని అరవింద్, రైతులు, హామాలీలు పాల్గొన్నారు.

## జలమయంగా అంగడి బజార్



చేర్యాల పట్టణంలో జలమయమైన అండగిబజార్ అంబేద్కర్ సర్కిల్

చేర్యాల, మే 7 : పట్టణంలోని ప్రధాన ప్రదేశాల్లో ఒక్కటైన అంగడి బజార్ అంబేద్కర్ సర్కిల్ నిత్యం జలమయంగా మారిపోతుండడంతో అక్కడ వ్యాపారం చేసుకొని జీవనం సాగించే చిరు వ్యాపారులు, అటువైపుగా ప్రయాణించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురవనప్పటికీ బుధవారం ఉదయం వరకే అంగడిబజార్ మొత్తం జలమయం కావడంతో అన్నివర్గాల ప్రజలు ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనుకావడమే కాకుండా భారీగా వచ్చి చేరిన నీటిని తొలిగించకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం అంగడి బజార్ రోడ్డు నుంచి కొత్తదొమ్మాట,ఆకునూరు, ధూళిమిట్ట మండలంలోని లింగాపూర్, ధూళిమిట్ట, జాలపల్లి, తోర్నాల, మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్ తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు ప్రయాణిస్తుంటారు. అంగడిబజార్ అంబేద్కర్ సర్కిల్ ప్రదేశంలో రోజువారిగా ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి ఓవర్ ఫ్లో అవుతున్న నీటిని అరికట్టాలని, వర్షం కురిస్తే ఈ ప్రదేశంలో నీరు నిల్వ ఉండకుండా సంబంధితశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## హుస్నాబాద్‌కు చేరిన ఆటో కార్మికుల రథయాత్ర



హుస్నాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

హుస్నాబాద్‌టౌన్, మే 7 : ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఆటో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆటో కార్మికుల రథయాత్ర బుధవారం హుస్నాబాద్‌కు చేరుకున్నది. ఈ సందర్భంగా హుస్నాబాద్‌కు చేరుకున్న రథయాత్రకు ఆటో కార్మికులు స్వాగతం పలికి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ఆటో జేఏసీ అధ్యక్షుడు రవి కుమార్, శ్రీనివాస్, అక్బర్, వెంకటేశ్, అయిలయ్య, తిరుపతి, రవి, ఫయాజ్, నర్సయ్య, సాయి, మ హేశ్, రాజు, కిట్టు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ప్రతిష్ఠాపనోత్సవాలు



కార్యక్రమంలో పాల్గొన్న త్రిదండి చిన జీయర్‌స్వామి

మర్కూక్, మే 7 : వరదరాజ్‌పూర్‌లో కొలువైన వరదరాజ్‌స్వామి సాక్షాత్ కంచిలో కొలువైన వరదరాజస్వామి అని త్రిదండి చిన జీయర్ స్వామి అన్నారు. బుధవార మర్కూక్ మండలం వరదరాజ్‌పూర్‌లో బూనీల సమేత వరదరాజస్వామి ఆలయంలో త్రిదండి చినజీయర్‌స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు అండగా 'భూ భారతి'

### మంత్రి పొన్నం ప్రభాకర్



సదస్సులో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అక్కన్నపేట, మే 7: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రైతులకు అండగా నిలుస్తున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని జనగామలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంత్రి హాజరై మాట్లాడారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అక్కన్నపేట మండలానికి పైలెట్ మండలంగా ఎంపిక చేశామన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌ను స్వాగతిస్తున్నామన్నారు. సైనికులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, నాయకులు ముత్యాల సంజీవరెడ్డి, ఎగ్గిడి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

**కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**

కోహెడ, మే 7 : హుస్నాబాద్ నియోజకవర్గంలో 47వేల మందికి నూతన రేషన్‌కార్డులు అందిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 41మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

**కోహెడలో సంబురాలు**

కోహెడ,మే 7 : దేశ సాయుధ దళాలను చూసి గర్విస్తున్నా అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని కార్యకర్తలు ఏర్పాటు చేసిన ముందస్తు జన్మదిన వేడుకల కార్యక్రమానికి హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు నాయకులు, కార్యకర్తలు గజమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడారు. ఉగ్రవాదులపై దాడి చేసిన సాయుధ దళాలకు అభినందనలు తెలిపారు. నాయకులు కార్యకర్తలతో కలిసి సంబురాలు చేసుకున్నారు. ఆర్డీవో రాంమూర్తి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల-జయరాజ్, నాయకులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



బైరాన్‌పల్లిలో బర్మ రాజమల్లయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మే7: ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య తల్లి బర్మ కొమురమ్మ ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన యువకుడు ఇర్ఫాన్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా, మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. మద్దూరు మండలం లద్నూర్ గ్రామ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు తండ్రి రామస్వామి ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మద్దూరు మండలాధ్యక్షుడు మేక సంతోశ్ కుమార్, మాజీ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, నాయకులు నాచగోని వెంకట్‌గౌడ్, చొప్పరి సాగర్ ముదిరాజ్, నందనబోయిన నర్సింహులు, నల్ల బాల్‌రెడ్డి, దాసరి పురుషోత్తం, శెట్టె ఐలయ్య, బియ్య రమేశ్, కర్ర అరుణ ఉన్నారు.


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

తొగుట, మే 7 : మండల పరిధిలోని 2000-2001 బ్యాచ్ చెందిన ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు బుధవారం సిద్దిపేటలోని ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఉపాధ్యాయులు సోమగారి నాగిరెడ్డి, మధుసూదన్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేట, మే 7 : కేసీఆర్ 10 ఏండ్ల పాలనలో నేను పోత బిడ్డ సర్కార్ దవాఖానకి అనే స్థాయి నుంచి నేడు కాంగ్రెస్ పాలనలో నేను పోను బిడ్డ సర్కారు దవాఖానకు అనే విధంగా పరిస్థితి తయారైందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 195 మంది లబ్ధిదారులకు రూ. 43 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వ దవాఖానలో మందులుంటే, డాక్టర్లు లేరని, డాక్టర్లుంటే మందులు లేని పరిస్థితి తయారయ్యిందన్నారు. రాష్ట్రంలోనే సిద్దిపేట నియోజకవర్గంలో అత్యధిక చెక్కులను అందించమన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, నాయకులు రాజనర్సు, రవీందర్ రెడ్డి, బాల సాయిరాం, శ్రీహరి యాదవ్, కోల రమేశ్ గౌడ్, ఎడ్ల సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ యాదవరెడ్డి



ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, మే 7 : మల్లన్న సాగర్ నిర్వాసితుల సమస్యలను త్వరగా పరిష్కారించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి కల్టెకర్‌ను కోరారు. బుధవారం ఎమ్మెల్సీని ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, గ్రామస్తులు కలిసిన సందర్భంగా ఫోన్‌లో కలెక్టర్ మనుచౌదరితో మాట్లాడారు. మున్సిపాలిటీలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ విలీనం చేశారా.. గ్రామ పంచాయతీలుగా కొనసాగిస్తున్నారా.. అని అడగ్గా మున్సిపాలిటీలో విలీనం కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ఫైల్ పంపామని కలెక్టర్ తెలిపారు. నాలుగు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో చెత్త సేకరణ నిలిచిపోయిందని, దీంతో గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని అందుకు అధికారులతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌పై సంబురాలు



గజ్వేల్‌లో జాతీయజెండాను ప్రదర్శించి సంబురాలు జరుపుకొంటున్న పట్టణవాసులు

గజ్వేల్, మే 7: ఆపరేషన్ సింధూర్‌పై గజ్వేల్‌లో జాతీయజెండా ప్రదర్శిస్తూ బుధవారం సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పారదోలడానికి చేపట్టిన ఆపరేషన్ విజయవంతాన్ని స్వాగతిస్తున్నమన్నారు. ఉగ్రవాదులతో ఉన్న ముప్పును పసిగట్టి భారత ప్రభుత్వం సహసోపేతమైన నిర్ణయం తీసుకోవడాన్ని యావత్ దేశ ప్రజలు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్సీ సంతోష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొన్నారు.

**చేర్యాలలో..**

చేర్యాల, మే 7 : ఉగ్రవాదుల స్థావరాలపై ఆపరేషన్ సింధూరం పేరుతో సైనిక చర్య చేపట్టడంతో బుధవారం రాత్రి చేర్యాల పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. జాతీయ జెండా ప్రదర్శనలతో బాణాసంచాలను కాల్చారు. కార్యక్రమంలో బొంగరం జితేందర్‌రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, రాళ్లబండి చందు, మలిపెద్ది బాల్‌లింగం, దేశపతి చైతన్య, తాళ్లపల్లి రాజు, పూసనాల వీరేశం, యాంసాని శివకుమార్, బచ్చు మురళి తదితరులు పాల్గొన్నారు.



చేర్యాలలో సంబురాలు జరుపుకొంటున్న ప్రజలు

**భారత సైన్యానికి సెల్యూట్..**

చేర్యాల, మే 7 : ఉగ్రవాదానికి భారతదేశంలో ఎప్పటికీ చోటు లేదని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి పాకిస్తాన్‌లోని తీవ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించిన భారత ఆర్మీకి సెల్యూట్ అన్నారు. ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## రైతులకు ప్రత్యేక ఐడీకార్డులు

హుస్నాబాద్‌టౌన్, మే 7: ప్రతిరైతుకు ఐడీకార్డులను అందించేందుకు రిజిస్ట్రేషన్‌ను నిర్వహిస్తున్నట్లు హుస్నాబాద్ ఏఈవో శివరాం కోరారు. హుస్నాబాద్‌లో రైతుకు ప్రత్యేక ఐడీకార్డులను అందించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్, పట్టాదారు పాసుపుస్తకాలతో పాటు ఆధార్‌లింక్ కల్గిన మొబైల్‌ఫోన్‌తో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు వర్తించేందుకు ప్రత్యేక ఐడీకార్డులను రైతులకు ఇవ్వనున్నట్లు ఏఈవో శివరాం తెలిపారు.

## వధూవరులకు ఆశీర్వాదం




వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, మే 7 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కొమురవెల్లి మల్లన్న ఆలయ మాజీ ధర్మకర్త కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన ముత్యం నర్సింహులు గౌడ్ కుమారుడు మహేశ్‌గౌడ్ ఎంగేజ్‌మెంట్ బుధవారం కొండపోచమ్మ వద్ద గోపాల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ యూత్ మాజీ మండలాధ్యక్షుడు పుట్ట కనకరాజు, బాబు తదితరులు ఉన్నారు.

**కోహెడలో..**

కోహెడ, మే 7 : కోహెడ మండల కేంద్రానికి చెందిన వేల్పుల జాన్-ప్రశాంతి గార్ల పుత్రిక సోని-అమరేందర్‌రెడి గార్ల వివాహం బుధవారం మండల కేంద్రంలోని వేంకటేశ్వరగార్డెన్స్‌లో జరిగింది. సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, బీఆర్ఎస్‌గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి, నాయకులు గాలిపెల్లి బాబు, వేల్పుల లక్ష్మీనారాయణ ఉన్నారు.




నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న పేర్యాల దేవేందర్‌రావు

## పరామర్శ

మద్దూరు(ధూళిమిట్ట), మే 7: ధూళిమిట్ట మండలంలోని బైరాన్‌పల్లిలో బుధవారం జరిగిన మాజీ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య తల్లి కొమురమ్మ దశదినకర్మలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి క్యామ మల్లేశ్ పాల్గొని కొమురమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాజమల్లయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మద్దూరు మండలాధ్యక్షుడు మేక సంతోశ్ కుమార్, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరె ఎల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ దేవునూరి దేవదాసు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దాసరి పురుషోత్తం, బీఆర్ఎస్ నాయకులు మేక ఉమామహేశ్వర్, బియ్య రమేశ్, తదితరులు ఉన్నారు.

**క్యామ మల్లేశ్‌కు సన్మానం**

చేర్యాల, మే 7: బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, కురుమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశ్‌ను చేర్యాల పట్టణంలో బుధవారం రాత్రి వివిధ పార్టీల నాయకులు సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ చెవెల్లి సంపత్, నాయకులు మీస సత్యనారాయణ, బీరయ్య, అందె నానిబాబు, అందె అశోక్ తదితరులు పాల్గొన్నారు.



క్యామ మల్లేశ్‌ను సన్మానిస్తున్న పలు పార్టీల నాయకులు

## మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

హుస్నాబాద్‌రూరల్, మే 7: మండలంలో ని గాంధీనగర్‌లో బుధవారం మహిళా రక్షణ చట్టాలపై హుస్నాబాద్ పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీటీమ్ బృందం సభ్యులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఫోక్సో చట్టం, షీటీమ్స్ వాటి పనితీరు, మానవ అక్రమ రవాణా తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఏఎస్ఐ సంపత్‌రెడ్డి, షీటీమ్ సభ్యులు సదయ్య, స్వప్న, ప్రశాంతి, కృష్ణ తదితరులు ఉన్నారు.





మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట టౌన్, మే 7 : విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్, రోడ్డు భద్రత నిబంధనలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సాయివిద్యానగర్ సాయిబాబా దేవాలయంలో ఏర్పాటు చేసిన బాలసంస్కార్ వేసవి శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ ట్రాఫిక్ రుల్స్, రోడ్డు భద్రత , ట్రాఫిక్ నియంత్రణలో వినియోగించే స్పీడ్ లేజర్ గన్, బ్రీత్ అనలైజర్, ఎల్ఈడీ బ్యాట్స్, వీహెచ్ఎఫ్ సెట్స్‌ల పనితీరును వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

